AUM SRI SAI RAM

Sri Sathya Sai Seva Organisations
Andhra Pradesh

సర్క్యులర్ సంఖ్య 26/2023/SP/AP తే02.08.2023ది

# శ్రీ సత్యసాయి జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలు – 2023

(సమితి/భజనమండలిలోని శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులకు,స్కూల్ బాలవికాస్ విద్యార్థులకు /శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించు స్కూల్స్ విద్యార్థులకు /శ్రీ సత్యసాయి విద్యా జ్యోతి స్కూల్స్ నందలి విద్యార్థులకు )

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో గల అందరూ జిల్లా అధ్యక్షులకు మరియు అందరూ విద్యా విభాగ సమన్వయకర్తలకు & ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు హృదయ పూర్వక సాయిరాం !**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో 2021 సంవత్సరంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మన రాష్ట్రం నుండి కూడా పాల్గొని హిందీ మరియు ఆంగ్లములో బహుమతులు కూడా అందుకున్నారు. నిజంగా ఇది ఎంతో ఆనందదాయకం మరియు వారికి తగినంత తర్ఫీదు నిచ్చిన గురువులకు , ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదములు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ ఆగష్టు నెలలో "శ్రీ సత్యసాయి జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలలో" భాగంగా మొదటగా సమితి స్థాయిలో 20-08-2023 న నిర్వహించడానికి జాతీయ సమన్వయ కర్త నిర్ణయించారు. కావున మీ మీ సమితులలో ఈ పోటీలు నిర్వహించి తగు విధంగా విద్యార్థులందరినీ ప్రోత్సహించ వలసినదిగా కోరడమైనది.

**వ్యాసరచన పోటీలలో పాల్గొన వలసిన విద్యార్థులు :**

- సమితి/ భజనమండలి శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు
- శ్రీ సత్యసాయి విద్యా సంస్థలలోని ( ఆయా జిల్లాలలో సంస్థ వారు నిర్వహించు స్కూల్స్) విద్యార్థులు
- శ్రీ సత్యసాయి విద్యా జ్యోతి స్కూల్స్ లోని విద్యార్థులు.

(2వ పేజీలో.......)

**వ్యాసరచన పోటీలు నిర్వహించు విధానము :**

- విద్యార్థులు ఒక్క సమితి స్థాయిలో మాత్రమే వ్యాసము వ్రాయవలసి ఉంటుంది. సమితి స్థాయిలో ఒక్కొక్క గ్రేడ్ నుండి ఒక్కొక్క భాష నుండి మొదటి , రెండవ మరియు మూడవ వ్యాసములను ఎంపిక చేయవలెను.

  సమితి స్థాయిలో ఎంపిక చేయబడ్డ మొదటి వ్యాసమును జిల్లా స్థాయికి 01-09 -2023 వ తేదీ లోపల పంపవలెను.
- జిల్లా స్థాయిలో ఒక్కొక్క గ్రేడ్ నుండి, ఒక్కొక్క భాష నందు ఎంపిక అయిన మొదటి వ్యాసములను రాష్ట్ర స్థాయికి 30-09 -2023 వ తేదీ లోపల పంపవలెను.
- ఇదే విధంగా రాష్ట్రస్థాయిలో ఒక్కొక్క గ్రేడ్ నుండి హిందీ మరియు ఆంగ్ల భాష నందు ఎంపిక అయిన మొదటి వ్యాసములను మాత్రమే జాతీయ స్థాయికి 31-10-2023 వ తేదీ లోపల పంపబడును.
- తెలుగు భాష నందు వ్రాసిన వ్యాసములు రాష్ట్ర స్థాయి వరకు మాత్రమే ఉంటుంది. మిగిలిన రెండు భాషలకు (ఆంగ్లం/హిందీ) మాత్రమే జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుంది.జాతీయ స్థాయిలో నియమములు తర్వాత తెలుపబడును. వ్యాస రచనకు కావాల్సిన తెల్ల కాగితమును సమితి వారు ఇవ్వాలి.
- ఆయా ప్రాంతము నందు విద్యార్థులు అందరూ ఒకే ఒక్క చోట అంటే ( సమితి నందు/ స్కూల్ నందు) మాత్రమే హాజరై వ్యాస రచనలో పాల్గొన వలెను. వివిధ చోట్ల నిర్వహించరాదు. ఈ విషయం వారి వారి సంఖ్యను బట్టి నిర్ణయం తీసుకోగలరు. ఒకవేళ సందేహములున్నచో రాష్ట్ర సమన్వయకర్త ల నుండి సలహా తీసుకొనగలరు.

**వయస్సుల వారీగా విద్యార్థుల వర్గీకరణ ( Student Category ) :**

- గ్రేడ్ -1 : 8 సం. నుండి 11 సం. వరకు
- గ్రేడ్ -2 : 11 సం. నుండి 14 సం. వరకు
- గ్రేడ్ -3 : 14 సం. నుండి 17 సం. వరకు

గమనిక : అన్ని గ్రేడ్ లలో ఆంగ్లము / హిందీ /తెలుగు భాషలలో ఒక్కొక్క విద్యార్థి ఏదైనా ఒక్క భాషలో మాత్రమే వ్యాస రచన పోటీలలో పాల్గొనవలెను. (3వ పేజీలో.......)

**విద్యార్థులకు బహుమతి ప్రధానము ( Award Function ) :**

విద్యార్థులు సమితి స్థాయిలో గెలుపొందిన వారికి సమితి వారు , జిల్లా స్థాయిలోని వారికి జిల్లా వారు మరియు రాష్ట్ర స్థాయిలోని వారికి రాష్ట్రము వారు, ఇలా ప్రతి స్థాయిలో ఒక సర్టిఫికేట్ తో బహుమతి ప్రధానోత్సవం ఆయా సందర్భములలో ఇవ్వవలెను. సర్టిఫికేట్ Soft Copy మీకు పంపబడును.

**విద్యార్థులకు వ్యాస రచనకు అంశములు ( Topics for Essay Writing ) :**

విద్యార్థులు క్రింద ఇచ్చిన అంశముల నందు బాగా తర్ఫీదు తీసుకోవాలి. సమితి స్థాయిలో నిర్వహించునపుడు ఒక గంట ముందు ఒక్కొక్క గ్రేడ్ నుండి ఒక అంశము ప్రకటిస్తారు. ఆ అంశము మీద వ్యాసం వ్రాయాల్సి ఉంటుంది.

| గ్రేడ్-1 | గ్రేడ్-2 | గ్రేడ్-3 |
|---|---|---|
| 1.తల్లిదండ్రులు- ప్రత్యక్ష దైవములు | 1.మందహాసమే మంచి మందు | 1.మానవ సేవయే మాధవ సేవ |
| Parents - My living Gods | Laughter is the best Medicine | Serve Man, Serve God |
| 2.అన్నము పరబ్రహ్మ స్వరూపము | 2.కాలమును వ్యర్థము చేసిన జీవితము వ్యర్థ మగును | 2.ఇచ్చుట,క్షమించుటయే ప్రేమ. |
| Food is GOD | Time waste is Life Waste | Love is Giving and Forgiving |
| 3.పంచుకొనుట మరియు సంరక్షించుట | 3.స్వచ్ఛ భారత్ – హరిత భారత్ | 3.కోర్కెలపై అదుపు |
| Sharing and Caring | Clean India Green India | Ceiling on Desires |

**సమితి స్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు సూచనలు :**

- మొట్టమొదట మీరు ఒత్తిడికి లోను కాకుండా జాగ్రత్తగా తర్ఫీదు పొందాలి. ఇది వరకు ఇచ్చిన అంశములలో ఒకటి సమితి స్థాయిలో వ్రాసాము. కనుక మిగిలిన రెండు అంశములు మీరు Prepare కావలసియున్నది. స్వామి వారి బోధనలను మరియు మీరు బాలవికాస్ లో నేర్చుకొన్న అంశములను ప్రతిబింబించే విధంగా మీ వ్యాస రచన ఉండాలి.
- సమితి స్థాయిలో 20-08-2023 ఆదివారము , ఉదయం గం.10-00 ల నుండి గం.11-30 ని.ల వరకు మొత్తం సమయం 1 గం.30 ని.లు. మాత్రమే. అందరూ ఉదయం గం. 08-30 ని.లకు హాజరవ్వాలి.
- మీ వాటర్ బాటిల్స్ మీరే తెచ్చుకొంటే బాగుంటుంది. మధ్యలో మళ్ళీ వాటర్ బ్రేక్ నకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. వ్యాసమునకు కావలసిన కాగితములు, కలములు మందిరము బృందము వారు సమకూరుస్తారు.

(4వ పేజీలో.......)

- ఉదయం గం. 08-45 ని.లకు మూడు సార్లు ఓంకారము మరియు తొమ్మిది సార్లు సాయి గాయత్రి మంత్రము జపించిన తర్వాత మీ వ్యాసరచన అంశము చెప్పబడుతుంది. ఆ గంట సమయంలో మీరు కొంచెం రిలాక్స్ గా ఆ అంశము గురించి ఒకసారి పున:శ్చరన చేసుకోవాలి.
- ఉదయం ఖచ్చితంగా గం.10-00 లకు పోటీ ప్రారంభ మవుతుంది. సరిగ్గా గం.11-30 ని.ల కు మీరు వ్రాయబోవు అంశమును పూర్తి చేసి వ్యాసము వ్రాసిన కాగితములను సంబంధింత ఇంచార్జ్ కి అందజేయాలి.
- మీ సంబంధిత incharge మీకు మొదటి పేజి ని ప్రింట్ తీసి ఇస్తారు. మీరు అందులో మీ వివరములు అనగా " రిజిస్ట్రేషన్ ఐడి నెం., మీ పేరు, గ్రేడ్ నెం., వ్యాసరచన భాష ,బాలవికాస్ సెంటర్ పేరు, సమితి పేరు, జిల్లా పేరు , రాష్ట్రం పేరు మరియు ఫోన్ నెం." వ్రాయవలెను.
- A4 షీట్ తెల్లటి కాగితములను మాత్రమే వ్యాసరచనకు ఉపయోగించాలి. దీనికి మీకు తోచిన విధంగా borders వేసుకొని గుండ్రటి చేతి వ్రాత తో అందంగా వ్రాయవలెను.కాగితమునకు ఒక వైపు మాత్రమే వ్రాయాలి. రెండవ వైపు ఖాళీగా వదలాలి.వీలైనచో Black pen ఉపయోగిస్తే మంచిది.
- మీకు సూచించిన విధంగా 1500 పదములకు మించకుండా వ్యాసరచన వ్రాయాలి.
- నిదానంగా కొట్టి వేతలు లేకుండా సమయపాలన పాటించి స్పష్టంగా వ్రాయాలి.
- పోటీల అనంతరం విజేతల వివరములను మీ బాలవికాస్ గురువు మీకు తెలిపెదరు.

స్వామి వారిని ప్రార్థించి విద్యార్థులందరూ మీ యొక్క గురువు గారి సూచనలు అనుసరించి చక్కగా వ్రాయగలరని ఆశిస్తున్నాను.

**All The Best to Everyone ... Swami will bless all.**

**! జై సాయిరాం !**

సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

(ఆర్.లక్ష్మణరావు)
రాష్ట్ర అద్యక్షులు,
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,
ఆంధ్రప్రదేశ్

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com